అభివృద్ధికి నెలవు నేలకోట

ఊరు మారింది

- నక్సల్స్ ప్రాంతమని గతంలో నిర్లక్ష్యం
- దశాబ్దాలుగా సౌకర్యాలకు నోచుకోని వైనం
- వైఎస్సార్‌సీపీ పాలనలో నేలకోటకు మహర్దశ
- నాలుగేళ్లలో రూ.2.16 కోట్లతో అభివృద్ధి పనులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఇలా

సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యం కోసం	రూ.40 లక్షలు
ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద సీసీ రోడ్ల నిర్మాణం	రూ.24 లక్షలు
గ్రామ సచివాలయ నిర్మాణం	రూ.43.60 లక్షలు
రైతు భరోసా కేంద్రం నిర్మాణం	రూ.23.94 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణం	రూ.20.80 లక్షలు
మన బడి 'నాడు - నేడు' కోసం	రూ.42.47 లక్షలు
సీఎం అభివృద్ధి నిధి	రూ.7.25 లక్షలు
15వ ఆర్థికసంఘం కింద తాగునీటికి	రూ.11 లక్షలు
జలజీవన్ మిషన్ కింద పైపులైన్ల అభివృద్ధి	రూ.3.80 లక్షలు

అది కొండగుట్టల్లో ఉన్న చిన్న ఊరు. నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతం పేరు నేలకోట. ఒకప్పుడు నక్సలైట్లకు స్థావరంగా ఉండేది. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో నాగరిక ప్రపంచానికి దూరంగా ఉండేవారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వీరి సమస్యలకు పరిష్కారం లభించింది. మౌలిక సదుపాయాలు మెరుగై రూపురేఖలు మారిపోయాయి.


కొండ ప్రాంతంలోని నేలకోటకు వేసిన తారురోడ్డు



వైఎస్సార్ విలేజ్ క్లినిక్

ధర్మవరం రూరల్: దశాబ్దాల తర్వాత నేలకోట గ్రామం నాగరికత వైపు పయనిస్తోంది. ధర్మవరం పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో దాదాపు 300 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇదివరకు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో గ్రామస్తులు పట్టణం వైపు వచ్చేవారు కాదు. పింఛన్లు, రేషన్ కార్డులు, తాగునీరు, విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకూ అగచాట్లు పడేవారు. అతి కష్టం మీద సమస్యలు తెలిపినా.. నక్సల్స్ ప్రాంతంగా పేరుండటంతో నేలకోటవైపు అధికారులు వచ్చేవారు కాదు. రాజకీయ నాయకులకు ఎన్నికల సమయంలో మాత్రమే ఈ ఊరు గుర్తొచ్చేది. ఓటు వేయించుకున్నాక తిరిగి చూసేవారు కాదు. అలా ఏళ్ల తరబడి అభివృద్ధికి ఆమడదూరంలో ప్రజలు ఉండిపోయారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక గ్రామంపై దృష్టి సారించారు. 'గుడ్‌మార్నింగ్' కార్యక్రమం పేరిట పర్యటించినపుడు ఇక్కడి సమస్యలను తెలుసుకున్నారు. దశల వారీగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.2.16 కోట్ల నిధులు అభివృద్ధి పనుల కోసం వెచ్చించారు. 'నాడు–నేడు' కింద ప్రభుత్వ బడిలో సౌకర్యాలు కల్పించారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను వేగవంతం చేశారు. ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకెళితే చాలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్‌లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించారు. రోడ్డు నిర్మాణంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి.


గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్డు

సచివాలయం.. సేవాలయం



గతంలో ఏ చిన్న పనికైనా 30 కిలోమీటర్ల దూరంలో గల ధర్మవరానికి వెళ్లే వాళ్లం. దీంతో సమయం, డబ్బు వృథా అయ్యేవి. నేడు సచివాలయ వ్యవస్థ రాకతో ఆ ఇబ్బందులు తొలిగాయి. గ్రామంలోనే వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. అధికారులందరూ అందుబాటులో ఉంటున్నారు. ఏ సమస్య ఉన్నా ఇక్కడే పరిష్కారమవుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నేలకోట గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది.
– గోపాల్, రైతు నేలకోట నేలకోట గ్రామం.

ఊహించలేనంత అభివృద్ధి



మా గ్రామం ఇంతలా అభివృద్ధి జరుగుతుందని కలలో కూడా ఊహించలేదు. కొండ ప్రాంతం కావడంతో కనీసం ఫోన్ సౌకర్యం కూడా ఉండేది కాదు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే రోజుల తరబడి సమస్య పరిష్కారం అయ్యేది కాదు. ఇదంతా గత టీడీపీ హయాంలో అనుభవించిన కష్టాలు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటైంది. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో లో ఓల్టేజీ సమస్య తీరింది.
– కేశవరెడ్డి, రైతు నేలకోట

అందుబాటులో విద్య, వైద్యం



ఇంతకు ముందు ఎవరికైనా జబ్బు చేస్తే ఆస్పత్రికి వెళ్లాలంటే సరైన రోడ్డు లేక ఇబ్బంది పడ్డాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామానికి రోడ్డు వేయించడంతో బస్సు, ఆటోలు తిరుగుతున్నాయి. దీంతో ధర్మవరం, ముదిగుబ్బ, కృష్ణాపురం గ్రామాలకు బస్సులలో వెళ్లి పిల్లలు చదువుకుంటున్నారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో సిబ్బంది అందుబాటులో ఉండటంతో వైద్య సేవలు అందుతున్నాయి.
– భాస్కర్, నేలకోట

పేదలకు పెత్తందార్లకు మధ్యే ఎన్నికలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: త్వరలో ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరగనున్నాయని, పేదల పక్షాన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరాడుతుంటే, పెత్తందారుల తరఫున టీడీపీ, జనసేన వస్తున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ పట్టణ కమిటీ అనుబంధ విభాగాల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా 99శాతం ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా డీబీటీ పద్ధతిలో కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. నియోజకవర్గంలో ఐదేళ్లలో రూ.3,200 కోట్లు నవరత్నాల ద్వారా సంక్షేమం అందించామన్నారు. మరో రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. మరో 45 రోజుల్లో ఎన్నికలు జరుగుతాయని కార్యకర్తలు, నాయకులు సమష్టి కృషితో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆయా వర్గాలకు ప్రభుత్వం చేసి మేలును వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించేలా అవగాహన కల్పించాలని సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలపై జాగ్రత్త

ప్రజల్లో ఆదరణలేని ప్రతిపక్షాలు జగనన్న మళ్లీ సీఎం కాకుండా చేసేందుకు కుట్రలు చేస్తారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. ఎల్లో మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తూ టీస్టాళ్ల వద్ద వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా చెబుతూ నానా యాగి చేస్తున్నారన్నారు. జగనన్న ప్రజాక్షేత్రంలో బలవంతుడు కాబట్టే ఇన్ని పార్టీలో జెండాలు, అజెండాలు మరచి ఒక్కటవుతున్నాయన్నారు. ప్రజల దీవెనలతో అందరం కష్టించి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

రామగిరి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పేరూరు సమీపంలోని కురుగుండ్ల కాలనీలో రెన్యూ గాలిమరల కంపెనీ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పేదలు, రైతులను విస్మరించాయన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిందన్నారు. పేరూరు డ్యామ్‌కు హంద్రీ–నీవా నీటిని తీసుకురావడంతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులను నింపామన్నారు. సీఎం జగన్‌ను ఎదుర్కోలేక చంద్రబాబు, పవన్‌లతో పాటు అనేక పార్టీలు కలసి కుట్రలు పన్నుతున్నాయన్నారు. అయినప్పటికీ అంతిమ విజయం వైఎస్సార్‌సీపీదే అన్నారు. అంతకుముందు రెన్యూ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ క్రా హనుమంతరెడ్డి, సర్పంచ్‌లు రాజేష్, నరేంద్ర, సిద్ధన్న, రామ్మూర్తిలతో పాటు నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, మల్లికార్జున, దాసరి మోహన్, ఆనంద్, నారాయణరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పేరూరు కురుగుండ్ల కాలనీలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

కనగానపల్లి: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన అంబేద్కర్ అడుగుజాడల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఒక మతానికి, కులానికి సంబంధించిన వ్యక్తి కాదన్నారు. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన అందరి వారని కొనియాడారు. ప్రస్తుతం సీఎం జగన్ ఆయన అడుగు జాడల్లోనే నడుస్తూ గ్రామ స్వరాజ్యం స్థాపించి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, స్థానిక సర్పంచ్ అంకె పరిమళ, పలువురు ఎంఆర్‌పీఎస్, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు


తనకల్లులో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్


కండువావేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్ అహమ్మద్

తనకల్లు/ నల్లచెరువు/ గాండ్లపెంట/ ఎన్‌పీకుంట/ తలుపుల/ కదిరి టౌన్ : పార్టీ కోసం కష్టపడిన పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. గురువారం ఆయన ఆయా మండల కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వార్గల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షమ పథకాలను ప్రవేశపెట్టారని, ప్రతి కార్యకర్త ఇంటింటా తిరిగి వాటి గురించి వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసిన మరోసారి సీఎంగా జగనన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మార్చి 3న కదిరి నియోజకవర్గంలో పర్యటిస్తారన్నారు. ఈసందర్భంగా ఆయన పలు కార్యక్రమాలకు హాజరవుతారన్నారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, ఖాద్రీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

నల్లచెరువు: దేవరింటిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ ఆర్థికసాయం అందించారు. గురువారం గ్రామానికి వెళ్లి షఫి అనే వ్యక్తికి రూ.10 వేలు, రహీంకు రూ.10 వేలు, ఇమాంసాబ్ అనే వ్యక్తికి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, డీజే ఈశ్వర్‌రెడ్డి, డీఎస్, డీలర్ జయచంద్రారెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. 24వార్డుకు చెందిన ఇబ్రహీం, సద్దామ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కదిరి నియోజకవర్గ సమన్వకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీ చేరామని వారు పేర్కొన్నారు.

ప్రజల ఇళ్ల ముంగిటకే ప్రభుత్వ సేవలు

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల ఇళ్ల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. వేపరాలలో రూ.84లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన ప్రజాసంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులను చూసి ప్రభుత్వ సేవలను గ్రామ సచివాలయాల్లోనే అందించేలా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ప్రవేశపెట్టారన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో దాదాపుగా 500పై చిలుకు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు ఇంటి ముంగిట సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామాల్లో కార్యాలయాలను నిర్మించి అభివృద్ధి చేశారన్నారు. కాంట్రాక్టర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు లోకేశ్వరరెడ్డి, జేఈ రెడ్డివరప్రసాద్, సచివాలయాల ఇంజనీర్లను దుశ్శాలువతో సన్మానించారు. ఎంపీడీఓ రామానాయక్, ఎంపీపీ జగన్మోహన్, ఎంపీటీసీ సోమశేఖరరెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రానాయక్, గృహసారథులు నాగార్జునరెడ్డి, ఉత్తన్న, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, డైరెక్టర్ శీనానాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.


వేపరాలలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తలుపుల: రాజనాలవాండ్లపల్లి సమీపంలో గంగమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. అర్చకుడు లక్ష్మినరసింహాశర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ధర్మవరం: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులు పలు నమూనాలు ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత భాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

సచివాలయాల తనిఖీ

ఓడీచెరువు: చింతమానిపల్లి, మామిళ్లకుంట్లపల్లి సచివాలయాలను ఎంపీడీఓ వరలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో రికార్డులు పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

ఫ్లోరోసిస్ బాధితులకు చేతికర్రల పంపిణీ

అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో గురువారం ఫ్లోరోసిస్ బాధితులకు వైద్యాధికారి అపర్ణ చేతికర్రలను పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ ఫక్రుద్దీన్, పీహెచ్‌ఎన్ సూర్యకుమారి, సూపర్‌వైజర్ నాగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బత్రేపల్లిలో పోలీసుల సోదాలు

తలుపుల: బత్రేపల్లిలో ఎస్‌ఐ జి. దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఇంటింటా సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రామలక్ష్మమ్మ అనే మహిళ ఇంటిలో 12 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు.

ఎన్.పీ. కుంట ఎస్‌ఐగా కె.శ్రీధర్

ఎన్‌పీకుంట: పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్‌ఐగా కె.శ్రీధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చెన్నేకొత్తపల్లి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

క్లుప్తంగా

ఫొటోగ్రాఫర్‌కు పరామర్శ


రఘును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్ రఘును ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. గురువారం ఆయన స్వగ్రామానికి వెళ్లి మంచంపై కదలలేకుండా ఉన్న రఘును పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, నాయకులు మారుతీరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

నాటుసారా స్వాధీనం

కనగానపల్లి: బద్దలాపురం సమీపంలోని పొలాల్లో నాటు సారా స్థావరాలపై గురువారం కనగానపల్లి పోలీసులు దాడి చేశారు. దాసరి నరేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతడి నుంచి 12 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. నాటుసారా స్థావరాల వద్ద ఉన్న కుండలను పగులగొట్టి, 150 లీటర్ల పైగా సారా ఊటను ధ్వంసం చేశారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

కదిరి అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై కదిరి అసెంబ్లీ నియోజకవర్గ సెక్టార్ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆర్డీఓ వంశీకృష్ణ నిర్వహించారు. ఎన్నికల విధులపై చర్చించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై శిక్షణ ఇచ్చారు. డీఎస్పీ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, సహాయ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


మృతుని కుటుంబానికి నగదు అందిస్తున్న నాయకులు

తనకల్లు: టి. వంకపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త దప్పిడి కుళ్లాయప్ప (46) కుటుంబానికి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ రూ. 15 వేలు ఆర్థికసాయం చేశారు. ఆ మొత్తాన్ని నాయకులు రామాంజులురెడ్డి, శివరామిరెడ్డి చేతుల మీదుగా గురువారం మృతుని కుటుంబానికి అందజేయించారు. నాయకులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, సాంబశివ, శ్రీనివాసులరెడ్డి, మోహన్, ప్రకాష్‌రెడ్డి, అంజనప్ప, శ్రీరాములు, రామాంజి, వెంకటరమణ, దొడ్డెప్ప, రామప్పామి, బావన్న, వెంకటప్ప, నరసింహులు, గంగాద్రి, అంజనప్ప, బాలాజీ, నారాయణప్ప, పెద్దిరెడ్డి, అనంత, బావాజాన్, కేశవరెడ్డి, వాసుదేవారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతో పేదల జీవితాల్లో వెలుగులు


కురుమాలలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి అన్నారు. కురుమాల, గంగాపురం గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి నిరాటంకంగా అమలుచేశారని గుర్తుచేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని దుద్దుకుంట అపర్ణారెడ్డి ప్రజలను కోరారు. సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ మంజుల, సీనియర్ నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, రెడ్డెప్ప, అశోక్‌రెడ్డి, రాజారెడ్డి, బీసీ విభాగం మండల అధ్యక్షులు రవిప్రకాష్, గిరిజాపతి, హబీబుల్లా, శంకర, డీలర్ జైనుల్లా, ఫీల్డ్ అసిస్టెంట్ ఉత్తప్ప పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు కృషి చేద్దాం

ధర్మవరం అర్బన్: ప్రకృతి పరిరక్షణకు కృషి చేద్దామని జడ్వర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సదాశివయ్య, ఏజీ ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ధర్మవరం సైక్లింగ్, వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రకృతిని కాపాడుకుందాం అది మనల్ని కాపాడుతుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్‌నాయక్, డీసీసీసీ గౌరవాధ్యక్షుడు గోరకాటి పెద్దారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మేరీవరకుమారి,డీసీసీసీ సంస్థ అధ్యక్షులు బాబాఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

బత్తలపల్లి: వేసవి కాలంలో ఉపాధి కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని ఉపాధి సిబ్బందికి ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఏపీడీ వెంకటాచలపతి సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ నుంచి రోజూ 200 నుంచి 300 మంది వరకు పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. మండలంలో ఉపాధి కూలీల సంఖ్య లక్ష్యం 3వేలు కాగా, ఇప్పుడు వస్తోంది మాత్రం కేవలం 1,200 మంది మాత్రమేనన్నారు. లక్ష్యానికి చేరుకోవాలంటే సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. పండ్లతోటల పెంపకానికి సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి అర్హత గల రైతులను గుర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని ఆదేశించారు. ఏపీఓ ఆదెప్ప, ఈసీ నాగార్జున, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

అమడగూరు: జౌకలకొత్తపల్లిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆర్డీటీ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ పౌరుడు కలిగి ఉండాల్సిన విధానాలను తెలియజేశారు. రాజ్యాంగం ఆవశ్యకతను తెలియజేశారు. ఏఎస్ఐ ధనుంజయ, ఆర్ఐ ఈశ్వరయ్య, వీఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: ఇనగలూరులో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. అధికారులు స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు ఖాజాబీ, ఎస్ఐ వంశీకృష్ణ, ఎంపీడీఓ వరలక్ష్మి , ఆర్ఐ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

కౌన్సిల్ సమష్టి కృషితో పట్టణాభివృద్ధి

ధర్మవరం అర్బన్: కౌన్సిలర్లతోపాటు మున్సిపల్ అధికారుల సమష్టి కృషితో పట్టణాభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గురువారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ కౌన్సిలర్లతో పరిచయం చేసుకున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో వీధిదీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతి కౌన్సిల్ సమావేశానికి విన్నవిస్తున్నా పరిష్కారం కాలేదని పలువురు కౌన్సిలర్లు తెలిపారు. స్పందించిన చైర్‌పర్సన్ ప్రతి సచివాలయానికి 10 ట్యూబ్‌లైట్లు ఇస్తామని, అవసరమైన వారు ఆ లైట్లు వాడుకోవాలని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, ఈఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట


స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం వేములేటిపల్లిలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం చంద్రాయునిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొజ్జప్ప నూతన గృహాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు బొజ్జప్ప దంపతులు ,వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

పుట్టపర్తి అర్బన్: జగరాజుపల్లి వద్ద ఉన్న మాహిశ్రీ నివాస గార్డెన్స్‌లో గురువారం జరిగిన రాజర్షిరెడ్డి, అక్షితప్రియల వివాహానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొట్లపల్లిలో ఎంపీటీసీ శాంతమ్మ గంగాద్రి కుమారుడు వెంకటేష్ నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఆయన వెంట జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి, కొత్తచెరువు మండల కన్వీనర్లు నరసారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి సర్పంచ్ కుల్లాయిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు దర్గా మసీదులో జరుగుతున్న హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలీ ఉరుసులో ఎమ్మెల్యే దుద్దకుంట శ్రీధర్‌రెడ్డి ముస్లీం మైనార్టీలతో కలసి పాల్గొన్నారు.